కథ

పానకాలు చేతులు కట్టుకు నిలబడ్డాడు.

భారతదేశంలో దారిద్ర్యరేఖకు దిగువుగా ఉండే జనాభాకి ప్రతీకగా ఉంటాడు పానకాలు.

నిరక్షరాస్యత, కండలు కలిగిన శరీరం, స్ఫుటమైన చూపులూ, మోకాలుదాకా పంచె, గుడ్డబనీను, తువ్వాలుతో తలపాగా, బొడ్లో ఓ మూల చుట్టపీక - అతను పానకాలు.


నింపవలసిన కాగితాలన్నీ నింపేసి పానకాలవైపు ఆప్యాయంగా చూశాడు వెంకటప్పయ్య.

వెంకటప్పయ్య ఆ బ్యాంకుకి కొత్తగా వచ్చిన ఫీల్డాఫీసరు. ఆ బ్యాంకు యొక్క సిద్ధాంతాలని తు.చ. తప్పకుండా పాటించి దారిద్ర్యరేఖకు దిగువన వున్న, ఆర్థికంగా వెనకబడ్డ అన్ని తరగతులవారికీ సహాయపడాలనే ఆకాంక్ష మనస్ఫూర్తిగా కలిగినవాడు.

"పానకాలూ! నీ అదృష్టం బాగుందోయ్. రెండు గేదెలకి బి.యమ్.గారి శాంక్షను వచ్చేసింది. ఇంచక్కా రెండు గేదెలూ రోజా నీకు కనీసం ఆరు లీటర్లు పాలిస్తాయి. లీటరు ఏడు రూపాయలకి అమ్ముకున్నా నీకు రోజుకి నలభై రెండు రూపాయలు వస్తాయి. గేదెలకి దాణా ఖర్చులు రోజుకి ఓ పదిరూపాయలు తీసేసినా నీకు ముప్పైరెండు రూపాయలు మిగులుతాయి. అంటే నీకు నెలకి తొమ్మిది వందల అరవై రూపాయల ఆదాయం అన్నమాట! నువ్వు బ్యాంకుకి కట్టవలసిన వాయిదా నెలకి ఎనభై రూపాయలు! నీకు నికరంగా తొమ్మిది వందల పది రూపాయలు ప్రతినెలా మిగులు! ఎంత కలిసివస్తుందో చూశావా? ఇలాగేనోయ్ బీదరికాన్ని కష్టపడి నిర్మూలించుకోవాలి! కష్టే ఫలి అన్నారు పెద్దలు. ఆఁ... వాయిదాలు కచ్చితంగా కట్టాలి సుమా! లేకుంటే జీవులో నీ చుట్టూ తిరగాల్సి వస్తుంది" అన్నాడు వెంకటప్పయ్య నవ్వుతూ.

పానకాలు మొహంలో సంతోషం వెల్లివిరి సింది. "తవ రెలా సెబితే అట్టానే సేసుకుంటా నయ్యా! దరమ పెబువులు తమరి సేతిమీదుగా గేదెల్ని కొనిబెడతన్నారు." కృతజ్ఞత తొణికిస లాడింది.

ఆ పొగడ్తకి కొంచెం మందహాసం చేశాడు వెంకటప్పయ్య. "ఆఁ! రేపే మనం బయ్యారం పశువుల సంతకి ప్రయాణం. నీకు బయ్యారంలో రెండు





## ఐశ్వర్యకు ముగ్గురు బాడీ గార్డులు!?

అవును. ఇటీవల ఐశ్వర్యారాయ్ తన కోసం ముగ్గురు బాడీగార్డులను ఏర్పాటు చేసుకుందట. ముగ్గు రెందు కంటారా? ఒకడు ఐశ్‌ను ఎవరూ ముట్టుకోకుండా చూసుకోవటానికి. మరొకడు అండర్ వరల్డ్ వారి నుంచి రక్షణగా. మూడో బాడీగార్డును గురించే చెప్పుకోవాలి. ఇతను మాజీప్రియుడు సల్మాన్ ఖాన్ అకస్మాత్తుగా తారసపడి ఐశ్‌ను కొట్టకుండా కాపాడేందుకట! కానీ పాపం, ఆ బాడీఖాన్ కు కోపం వస్తే ముగ్గురేమిటీ, ఆరుగురున్నా కొట్టేసెయ్యగలడనే సంగతి ఊహించినట్టు లేదు ఐశ్వర్య!

ఎస్.

మంచి గేదెల్ని బ్యాంకుద్వారా కొనిపెట్టి వాటిని లారీలో ఎక్కించి నీ ఇంటికి తోలిస్తాం! అన్నట్టు చెప్పడం మరిచాను. నువ్వు పశువుల డాక్టరు గారింటికి వెళ్లి రేపొద్దున్న నేను జీపులో వస్తున్నని, నాకోసం ఎదురుచూస్తూ ఉండమనీ చెప్పు. నువ్వు ఉదయమే ఎనిమిది గంటలకల్లా బ్యాంకుకి వచ్చెయ్యి...బయ్యారం వెడదాం."

"సిత్తం బాబయ్యా!" చెంగుచెంగున అడుగులు వేసుకుంటూ నడిచాడు పానకాలు.

బ్యాంకు సామాజిక కార్యకలాపాల్లో పాల్గొంటూ బలహీన వర్గాలకి ఉపయోగపడుతున్న విధానానికి ఎంతో గర్వం కలుగుతోంది వెంకటప్పయ్యకి.

బ్యాంకుల్లో అప్పటికీ, ఇప్పటికీ ఎంత తేడా? తుపాకీ పుచ్చుకుని తూటాలు తగిలించిన బెల్టుతో వాచ్‌మెన్ సింహంలా గేటు దగ్గర నిల బడితే, భయపడి లోపలికి అడుగుపెట్టటానికే హడలిపోయేవారు సామాన్య ప్రజానీకం. పెద్ద పెద్ద దొరలు, జమీందారులు, షావుకారులు కార్లు దిగి లోపలికి అడుగుపెడుతుంటే ఆశ్చర్యంగా నోరు ఆవ్వళించుకుని చూసేవారు ఆ రోజుల్లో. ఈనాటి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నాకెందుకు అప్పివ్వవో ఖచ్చితంగా చెప్పమని సంజాయిషీ అడిగే స్థితికి ఎదిగారు ప్రజలు! ఇది వ్యవస్థల్లో వచ్చిన మార్పు. ఆరోగ్యకరమైన మార్పు!

పొద్దున్నే జీపులో పానకాలూ, వెంకటప్పయ్యా బయల్దేరారు బయ్యారం సంతకి. దారిలో పశువుల డాక్టరుగారూ, మరొక ఉద్యోగి జీపు ఎక్కారు. జీపు సాఫీగా దూసుకుపోతోంది. సుమారు ఒక గంటసేపు ప్రయాణం చేశాక ఒక ఊళ్లో జీపు ఆపి ఒక చిన్న హోటల్లో దూరి కాఫీలు సేవించారు. ఇహ ఇక్కణ్ణించి బయ్యారం వెళ్లడానికి దారి మళ్లించాలి. ఆ దారి సుమారు పది కిలోమీటర్లు వంకరటింకర రోడ్డు, మధ్యలో అడుగడుగునా గతుకులు, మట్టిరోడ్డు, ఎర్రటి మట్టి ధూళిలా రేగడం ఆ రోడ్డు లక్షణం. ఆ రోడ్డుమీదకి మళ్లించారు జీపుని. విపరీతంగా రేగిన దుమ్ము, ధూళి మీదపడుతుండగా వెనుక చక్రాలు మధ్యమధ్య గోతులలో పడగానే దభీ దభీమంటూ ఎత్తి కుదేస్తున్నాయి. అదేదో సినిమాలో "ఎత్తి కుదేశాడే-అబ్బాడియబ్బ చిత్తు చిత్తు చేశాడే" అన్నపాట గుర్తుకు వచ్చింది వెంకటప్పయ్యకి. గోతిలో పడి వెంటనే పైకి లేచి నప్పుడల్లా జీపు టాపుకి తల ఖంగుమని తగులు తోంది. జీపులో కూర్చున్నవాళ్ల ఒళ్లు స్వాధీనంలో లేదు. దుమ్ము పొగలా కమ్మివేయడంలో వెనకాల వాళ్ల కళ్లు మసకగా కనిపిస్తున్నాయి. ఇస్త్రీ చేసిన అందమైన బట్టలు స్వరూపం మారిపోయి మాసిపోయిన కాషాయగుడ్డల్లా తయారయ్యాయి.

ఎలాగైతేనేం బయ్యారం చేరారు.

పశువుల అరుపులూ, వాటిని అమ్మడానికి వచ్చిన ఆసామీల అరుపుల వింత సమ్మేళనంతో సంత కోలాహలంగా ఉంది. జీపు దిగారన్న మాటే గానీ ఎవరు ముందుగా గేదెల్ని చూడాలో తెలియని సందిగ్ధంలో పడ్డారు అధికారు లందరూ. జీపు బ్యాంకుది. డబ్బు కూడా బ్యాంకుది కాబట్టి...బ్యాంకు ఫీల్డాఫీసరుగారు ఎటు నడవమంటే అటే నడుద్దాం అనే పరిస్థితిలో ఉన్నారు మిగతా ఇద్దరూనూ. పానకాలు చేతులు కట్టుకుని మరీ వినయంగా ఉన్నాడు. వెంకటప్పయ్యకి ఏం చేయాలో అర్థం కాలేదు. పశువుల డాక్టరుగారిని మర్యాద పూర్వకంగా "రండి సార్, మీరు డాక్టరుగారు కదా, కాస్త ఆరోగ్యంగా వున్న రెండు గేదెల్ని చూపించండి. పానకాలుకి కొనిపెడదాం!" అన్నాడు పానకాలువైపు ఆప్యాయంగా చూస్తూ.

పశువుల డాక్టరుగారు ఫెళ్లున నవ్వారు.

"భలేవారండీ! ఈ సంత కొచ్చిన పశువు లన్నీ ఆరోగ్యమైనవే. ఏ పశువును ఆరోగ్యం లేదని చెప్పగలం చెప్పండి ఈ సంతలో? అనారోగ్యమైన పశువులు అసలు సంతకు రానే రావండీ" అన్నాడు.

వెంకటప్పయ్య మనస్సు కొంచెం చిన్న బోయింది. కొంచెం సంభాళించుకొని "అయినా ఉన్న వాటిల్లో కాస్త ఆరోగ్యంగా ఉన్నవి చూడండి సార్!" అన్నాడు.

దానికీ పశువులు డాక్టరుగారు నవ్వారు. "నేను పశువులకి వైద్యం చేసేవాణ్ణే గానీ, నాణ్యం చూసేవాణ్ణి కాదండి. డబ్బు బ్యాంకు ఇస్తుంది. కొనడానికి మీరే స్వయంగా వచ్చారు. ముందు మీరు చూడండి. మీకు నదరుగా వచ్చిన గేదె ఏదైతే దాన్నే రైట్ చేసేద్దాం."

పశువుల డాక్టరుగారి వింత ధోరణికి ఆశ్చర్యపడ్డాడు వెంకటప్పయ్య. కొంచెం నీళ్లు నములుతూ, "మరి మీరింత దూరం మాతో వచ్చింది మాకు మీరు సహాయం చేస్తారనే కదా?"

"హు అవన్నీ చెప్పకండీ, సార్! మీతో నాకు వాదన ఎందుకు గానీ, మేం కేవలం ఫార్మాలిటీస్ కోసం వచ్చాం. పర్చేసింగ్ కమిటీ మెంబరుగా సంతకాలు పెట్టటానికే వచ్చాం. గేదెలకి అప్పు ఇచ్చేది మీరు. పుచ్చుకునేది పానకాలూను. మధ్యలో మేం చేసేది ఏం లేదు. సంతకాలు పెట్టేసి పూర్తయిం దనిపించడానికే! ఆలస్యం చెయ్యకుండా తొరగా కానీయండి ఈ తతంగాన్ని!"

వెంకటప్పయ్య గతుక్కుమన్నాడు. చాలాసేపు ఆలోచించిన మీదట గానీ ఈ పశువుల డాక్టరు తత్వం అర్థం కాలేదు.

ఈయన కేవలం ఉద్యోగ ధర్మంగా మాత్రమే వచ్చాడు. ముక్కుమూసుకుని తన వంతు పని పూర్తి చేసేయడమే ఆయన డ్యూటీ! అయితే, పేదల అభ్యున్నతి కోసం చేస్తున్న ఆర్థిక సహాయం దారిద్ర్యరేఖకి దిగువున ఉన్నవారిని పైకి తీసుకురావాలనే సంకల్పమూ, దీక్షా - ఇవేమీ పట్టని, పట్టించుకోని మనిషి.

ఏ ఉద్యోగంలో ఉన్నా దాని వెనక ఉన్న సేవాభావాన్నీ ఆ సిద్ధాంతాల మౌలిక స్వరూపాన్నీ చిత్తశుద్ధితో అవగాహన చేసుకుంటే ఉద్యోగం ఎంతో తృప్తిని, ఆనందాన్ని, ఒకరికి సేవ చేయడంలో మనకి లభించిన అవకాశానికి గర్వాన్నీ కలిగిస్తుంది.

ఉద్యోగాన్ని కేవలం ఉద్యోగంలా భావించేవారు కొందరైతే; ఉద్యోగమే జీవితంలా భావించి జీవితాన్ని ఉద్యోగానికి అంకితం చేసేవాళ్లు కొంద రుంటారు. పశువుల డాక్టరు గారు మొదటి





కోవలోని మనిషి.

వెంకటప్పయ్య ఆ క్షణంలో ఏకాకిలా ఫీల్ అయ్యాడు. ఇహ చేసేదేమీ లేక "పానకాలూ! ఈ సంతలో నీకు నచ్చిన గేదెల్ని నువ్వే చూసుకోవోయ్; మేం డబ్బు ఇస్తాం" అన్నాడు.

పానకాలు వినయంగా "అదేటి, బాబూ, సదువూ సట్టుబండలూ లేని మొద్దునాయల్ని, తవరికంటే నాకేం తెలిసుద్ది బాబూ! మనూళ్లో గయితే ఎవురి దగ్గర కరార్నైన గేదె లుండాయో తెలుసుద్ది. ఆటి ఇసయాలన్నీ మనకి ఎవరూ సెప నక్కర్లేదు. ఇది మనూరు కాదాయె బయ్యారం సంతలో గొడ్లాయె! ఏ గొడ్డు కేటుంటదో నాకేటి తెలిసుద్ది బాబూ" అన్నాడు.

వెంకటప్పయ్యకి చిర్రెత్తుకొచ్చింది. కొంచెం గట్టిగా రెట్టించి "ఏమిటండీ...ఇక్కడి కొచ్చాక ఎవరంతట వారు ఎవరికీ సంబంధం లేనట్టు ప్రవర్తిస్తున్నారు. డాక్టరుగారూ! మీరు బాధ్యత కొంచెం తీసుకోక తప్పదు. పశువుల డాక్టరై ఉండీ మంచి పశువుని చూడలేననడం మీరు బాధ్యతని విస్మరించడం అవుతుంది. ఇంతదూరం వచ్చాక నలుగురం కలిసి ఏదో కొనాలిగాని తిరిగి వెళ్లిపోడానికా వచ్చింది? మీరే చూడాలి గేదెల్ని; మేం కేవలం డబ్బు ఇవ్వడానికే."

సర్వం కాస్త రెట్టించడంతో డాక్టరుగారి మొహం జేగురించినట్లయింది. కొత్త ఫీల్డాఫీసరుతో తగాదా ఎందుకులే అనుకుని తమాయించుకుని, "ఓ పని చేద్దాం, సార్, మేము పశువుల్ని చూస్తాం. నచ్చిందో, లేదో మీరు చూసి బేరం చెయ్యండి. బేరం కుదిరితే పశువుల్ని లారీ ఎక్కించేద్దాం" అన్నాడు.

వెంకటప్పయ్య మనస్సు తేలికపడింది. "సరే, అలాగే కానీయండి" అన్నాడు.

పశువుల డాక్టరు ప్రతి గేదె దగ్గరికి వెళ్లడం, "ఇది నచ్చిందా సార్" అని అడగడం మొదలు పెట్టాడు.

"ఇదేమిటండీ! అలా అడుగుతున్నారు?" అన్నాడు వెంకటప్పయ్య.

అమాయకంగానే అన్నా విన్న జనం అంతా గొల్లుమని నవ్వారు. పశువుల డాక్టరు చాలా గడుసువాడు. 'ఈ గేదెల్ని పశువుల డాక్టరుగారే ఎన్నిక చేసి కొనిపెట్టారు' అన్న విషయం రాకుండా ఉండడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ పానకాల బ్యాంకు బాకీ ఎగ్గొట్టి తనకు నచ్చని గేదెని కొన్నారని ఆరోపణ చేస్తే అనవసరంగా ఇరుక్కోవాలి, ముందుచూపుతో సాధ్యమైనంత వరకు బ్యాంకు ఫీల్డాఫీసరు మీదకి తోసేస్తున్నాడు. ఇలా అయితే తను తప్పుకో వచ్చని అతని ఊహ. ఏదో సేవ చేస్తున్నాం అన్న ఉత్సాహంకొద్దీ సేవాభావం జీర్ణించుకు పోయిన వెంకటప్పయ్య అంతదూరం ఆలోచించ లేకపోతున్నాడు.

చివరికి వెంకటప్పయ్య ఎంత ఇరకాటంలో పడ్డాడంటే నచ్చిన గేదెలకి రేట్లు విపరీతంగా ఉన్నాయి. బ్యాంకు మంజూరు చేసిన దానికన్నా దాదాపు రెట్టింపు అడుగుతున్నారు. నాసిరకం గేదెలు బ్యాంకు మంజూరు చేసిన సొమ్ముకి అటూ ఇటూగా వస్తున్నాయి. ఈ మాయా మర్మం ఏమిటో అంతుబట్టడం లేదు.

జీపులో ఆఫీసర్లు అట్టహాసంగా పశువుల సంతకి వెళితే 'ఇది బ్యాంకు లోను బాపతు' అని ఇట్టే పసిగట్టేసి బ్యాంకు జీపుని చూడగానే మనస్సులోనే రేట్లు 'స్థిరీకరణ' చేసేసుకుంటారు అమ్మకం దార్లు. వాళ్లు చెప్పిన రేట్లకి ఎంతకీ తగ్గరు. చివరికి ఓ మాదిరి బాగా ఉన్న గేదెల్ని కొని డబ్బిచ్చి రశీదు తీసుకొని అక్కడే ఒక లారీని మాట్లాడి ఎక్కించి ఆ గేదెల్ని పానకాలు ఇంటికి తోలించాడు. ట్రాన్సాక్షను ఓచరుమీద జీప లో వచ్చిన వాళ్లందరి సంతకాలూ అయి పోయాయి.



## బాలీవుడ్‌లోకి చెస్సానంద్!

ఆశ్చర్యంగా వుందా? ప్రపంచ చదరంగం వీరుడు విశ్వనాథన్ ఆనంద్‌ను బాలీవుడ్ దర్శకుడు విధూవినోద్‌చోప్రా 'చెస్' అనే పేరిట తీయబోతున్న చిత్రానికి ఎంపిక చేసుకున్నాడు. ఇందులో అమితాభ్‌బచ్చన్, రవీనాటండన్ జంట. గ్లామర్ ప్రపంచం తన ఆకర్షణలోకి ఎందరిని లాక్కోలేదూ? పైగా, బాలీవుడ్ దర్శకులు తలుచుకుంటే ఏదైనా చెయ్యగలరనేందుకు ఇదో ఉదాహరణ.

ఎన్.

❊ ❊ ❊

"పానకాలూ! ఎలా ఉన్నాయోయ్ నీ గేదెలు? అప్పుడే కొని మూణ్ణెల్లయింది...బాగా పాగి ఇస్తున్నాయా?" అంటూ పానకాలు పాకలోకి ప్రవేశించాడు వెంకటప్పయ్య. వెంకటప్పయ్యకి గేదెలు కొనడంతోనే బాధ్యత తీరిపోలేదు. పానకాలు ఆ గేదెలవల్ల లబ్ధి పొందుతున్నాడో, లేదో ఆజమాయిషీ చేస్తూ ఉండాలి. ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా వచ్చాడు వెంకటప్పయ్య పానకా లింటికి.

వెంకటప్పయ్యని చూడగానే పానకాలు తడబాటుపడ్డాడు. "రాండి...రాండి, ఎంగ లప్పయ్యగారూ" అంటూ కుర్చీ వేశాడు.

"నా పేరు మార్చేశావే. నా పేరు వెంకటప్పయ్య...మర్చిపోయావా?" నవ్వుతూ అన్నాడు.

"సదువురాని మొద్దుని, బాబయ్యా, నోరు తిరగనేదు...మరేటనుకోమాకండి!"

"సరేలేగాని ఏమిటి విశేషాలు? ఏవీ నీ రెండు గేదెలూనూ?" అని అడిగాడు పాకముందూ, వెనకా తొంగి తొంగి చూస్తూ.

"ఆ, ఏం గేదెలు, బాబూ, వొట్టి నాసిరకం గేదెలు. అసలు గడ్డి ముట్టనేదు. సేపితే పాలీయలేదు. పొగరుమోతు గొడ్లు, బాబూ, ఆటితో యేగనేక నా బామ్మర్ది యింటికాడ ఒగ్గేసినా."

వెంకటప్పయ్య క్షణం సేపు నిశ్చేష్టు డయ్యాడు. ఎంతో కష్టపడి కొన్న గేదెలు, పానకాలుకి నెలకి తొమ్మిది వందల రూపాయలుపైన ఆదాయాన్ని పెంచే గేదెలు ఎంత ఉత్సాహంగా కొన్నాడు? ఎంత తేలికగా వొదిలేశా డా గేదెల్ని?

"నీకేం మతిపోయిందా పానకాలూ! ఆ రోజు సంతలో ఎంత కష్టపడి గేదెల్ని కొన్నామో చూశావుగా? మూణ్ణెల్లు తిరక్కుండానే బామ్మర్ది కిచ్చేస్తావా? మరి కనీసం దానిమీద వచ్చే ఆదాయం మీ బామ్మర్ది నీ కిస్తాడా?" సందేహంగా అడిగాడు.

పానకాలు నవ్వాడు. "ఏమో, బాబూ, నాకేటీ ఇయ్యడు. ఆడేటి సేసుకుంటాడో. అయినా, బాబూ, తమ రింత కష్టపడి అంతదూరంలో ఆ బయ్యారం సంతలో ఎందుకు బాబూ గేదెల్ని కొనడం? గేదెల కోసవని తవరి దగ్గరికి అప్పుకోసం వత్తే మాబోటోళ్లని నమ్మరా, బాబూ? ఆ డబ్బేదో మాకే పారేసి మీకు నచ్చింది ఈ ఊళ్లోనే కొనుక్కోండర్రా సన్నాసుల్లారా అంటే, తవరికీ కట్టా లుండకపోయేవిగందా. పాడి పశువుల్లో పుట్టి పెరిగినోళ్లం...మాకు సక్కగా మచ్చికైన గేదెలని మనూళ్లోనే కొనుక్కునీ వోల్లంగదా బాబూ! ఎక్కడో బయ్యారంలో ముక్కూ మొహం ఎరగనోళ్ల దగ్గర తవరు కొన్నారు. ఆటితో యేగనేక మా బామ్మర్దిని అట్టుకుపోరా అంటే తోలుకెళ్లిపోయాడు."

"మీ బావమ్మర్దికి ఊరికే ఇచ్చేశావా, అమ్మేశావా?"

"ఆడికి నేను బాకీ వున్నాను, బాబూ, దానికింద చెల్లు చేసుకున్నాడు."

"మరి మా బ్యాంకు బాకీ ఏం చేస్తావోయ్?"

"కడదార్లెండి, బాబూ, ఎప్పుడో ఓపికున్నప్పుడు అంతా ఓపాలి కట్టేత్తాను."

"నెలనెలా కట్టాలోయ్, రూల్సు ప్రకారం."

"ఏం రూల్సండీ? నెలనెలా కడతా కాకుంటే మేం సతికిలబడ్డట్టే. తవ రెల్లి రండి, బాబూ! పొద్దోయింది."

పానకాలు ఇంటిముందున్న మందారం చెట్టునుండి ఓ పువ్వు కోసి, 'వీడి గేదెలబాకీ త్వరలో తీరాలి భగవంతుడా' అని దేవుణ్ణి మనస్సులోనే స్మరించుకుని చెవిలో పెట్టుకుని బయటకి నడిచాడు వెంగళప్పయ్య...సారీ వెంకటప్పయ్య! ■